విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ప్రతిష్ఠాత్మకంగా రాగి జావ పంపిణీ

విశాలాంధ్ర-అంబాజీపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ప్రవేశపెట్టిన రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు. మాచవరం గ్రామపంచాయతీ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, ఎంఈఓ జెవి కనకదుర్గలతో కలిసి విద్యార్థిని, విద్యార్థులకు రాగి జావను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీర హనుమంతరావు, మండల వైకాపా అధ్యక్ష, కార్యదర్శులు వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజు, వైకాపా జిల్లా ప్రచార అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, అశ్వా కమిటీ చైర్మన్ కామిశెట్టి మధు, విత్తనాల శేఖర్, ఉపాధ్యాయులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమలాపురం: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కామనగరువు పంచాయతీ జిల్లాపరిషత్ హైస్కూలులో జగనన్న గోరుముద్దలో చేరిన మరో పౌష్టిక ఆహారం రాగి జావ పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్, జడ్పీటీసీ పందిరి శ్రీ హరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజలపూడి మురళి, వార్డు సభ్యులు నాగేశ్వరరావు, సత్యనారాయణ, మరియు స్కూలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూలు చైర్మన్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గండేపల్లి: గండేపల్లి మండలం మల్లేపల్లి హైస్కూల్లో మంగళవారం రాగిజావ కార్యక్రమాన్ని ప్రధానో పాధ్యాయురాలు సుధా మాధురి ఆధ్వర్యంలో ప్రారంభిం చారు. గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగ రాజు, విద్యా కమిటీ చైర్మన్ ఉనమంట్ల వెంకటేశ్వరరావు పాల్గొని పిల్లలకు రాగి జావను పంపిణీ చేశారు. రక్తహీనతను తగ్గించేందుకు ఈ రాగి జావ ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినులు వారంలో మూడు రోజులు మంగళ, గురు, శుక్రవారాలలో తప్పకుండా తాగవలసిందిగావారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం: రక్తహీనతను అధిగమించి సంపూర్ణ ఆరోగ్య ముతో విద్యలో నైపుణ్యతను సాధించా లని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలి పారు. మంగళవారం స్థానిక జిల్లా పరి షత్ హై స్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో రక్తహీనతను అధిగమిం చేందుకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల బాలికలు రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం గుర్తించి నివారణ చర్యలు భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు రాగిజావను మెనుగులు చేర్చినట్టు గుత్తి తెలియజేశారు. అనంతరం ఇటీవల నిర్మించిన తహసీల్దార్ నూతన కార్యాలయాన్ని పరిశీలించి ప్రారంభోత్సవ ఏర్పాట్లకు అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ జడ్పీటీసీ కాకులపాటి లలిత, ఎంఈఓ జి. శ్రీనివాసరావు, హెచ్ఎం పి. సోమశేఖర్, స్పోర్ట్స్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, వైకాపా నాయకులు ముల్లంగి శ్రీనివాసరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ గుంజే వెంకటరమణ, నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చాగల్లు: మంగళవారం ఉదయం 11 గంటలకు గౌరవ సీ.ఎం, పాఠశాలలోని విద్యార్థులకు రాగి జావ అందించు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం చాగల్లు మండల స్థాయిలో ఎం.పీ.పీ., మట్టా వీరాస్వామి చేతుల మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాగల్లు నందు సదరు కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎం.పీ.పీ., శ్రీమతి చెల్లింకుల విజయ, నాయకులు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, ఎం.పీ.టీ.సీ., అర్జునరావు, పేరెంట్స్ కమీటి చైర్మెన్ భగవాన్, ఎం.పీ.డీ.వో. బి.రాంప్రసాద్, ఎం.యి.ఓ.వి.ఖాదర్ బాబు ఏ.పీ.ఎం., శ్రీమతి ఎన్. మంగాయమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వీర్రాజు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. రాగి జావను అందరు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఆత్రేయపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల విద్యార్థులకు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం 'జగనన్న గోరుముద్ద'లో బాగంగా "రాగి జావ" ఆవిష్కరణ కార్యక్రమం ఆత్రేయపురం మండలంలో అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మెర్లపాలెంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యులు బోనం సాయిబాబా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పౌష్టికాహారం కొరకు మధ్యాహ్న భోజన పథకంలో వినూత్న మార్పులు తీసుకు వచ్చిందన్నారు. మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి మాట్లాడుతూ మండలంలో 53 ప్రభుత్వ పాఠశాలల్లో 4,330 మంది విద్యార్థులుకు లబ్ది చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పివి ప్రసాదరావు, గ్రామ సర్పంచ్ మెర్ల శ్రీరామ చంద్రమూర్తి, గ్రామ నాయకులు జంపన సుబ్బరాజు, పాఠశాల హెచ్ఎం పరిమళ కుమారీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కరప: కరప జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మంగళవారం గ్రామ సర్పంచ్ సాదె ఆశా జ్యోతి కుమార్, చైర్మన్ రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీలా మనోహర్ ఆధ్వర్యంలో జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావను విద్యార్థులకు అందించారు. నక్కావారిపేటలో పాఠశాలలో నెడ్కాప్ స్టేట్ డైరెక్టర్ సాదే విజయలక్ష్మీ రాఘవ స్కూల్ చైర్మన్ మర్రి స్వర్ణ కుమారి, ఉపాధ్యాయులు వీణాధరి, వెంకటేశ్వరరావు, విద్యార్థిని, విద్యార్థులకు రాగిజావను అందించారు. ప్రభుత్వం మంగళవారం, గురువారం, శనివారం రాగిజావని అందిస్తారు.

అనపర్తిలో: విద్యార్థులకు అదనపు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో పాఠశాలల్లో రాగిజావ అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యార్థులకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సత్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ టీసీ సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, సర్పంచ్ వారా కుమారి, పార్టీ వాణిజ్య విభాగ అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి (ఎస్ ఎస్) ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యమే సీఎం లక్ష్యం

విశాలాంధ్ర-సీతానగరం: ప్రభుత్వ పాఠశా లలో విద్యార్థులు ఆరోగ్యమే సీఎం లక్ష్యంగా మధ్యాహ్న భోజనంలో అనేక మార్పులు తెచ్చారు. అని ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అన్నారు. మండలంలో సీతానగరం గ్రామంలో గల పువ్వాడ అచ్చమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం జగన్మోహన్ రెడ్డి నూతనంగా ప్రవేశ పెట్టిన వారానికి మూడు రోజులు పాటు విద్యార్థులకు రాగి జావ అందించే కార్యక్రమాని ఎంపీపీ జ్యోత్స్న, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ బాబు, వైసీపీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సత్యం మదన్ బాబు, మండల విద్యాధకారి స్వామి నాయక్ మంగళవారం విద్యార్థులకు రాగి జావ అందించి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 44 వేల పైచిలుకు పాఠశాలల్లో నేడు 38 లక్షల విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా వారంలో మూడు రోజులు విద్యార్థులకు రాగిజావ అందిస్తూ వారిలో రక్త హీనతను అధిగమించే విధంగా చర్యలు తీసుకుంటు, కాల్షియం ఐరన్‌తో కూడిన న్యూట్రిషన్ ఫుడ్‌ను అందించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, పాఠశాల విద్య కమిటీ చైర్మన్ సూర్య కుమారి, సరితా సోనీ, ఏపీఎం మహలక్ష్మి, ఎంపీటీసీ అప్పలనాయుడు, ఉపాధ్యాయులు కన్నూరీ సతీష్ బాబు, సిఆర్‌పిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బలవర్ధక ఆహారం ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - రాజానగరం : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు రాగిజావ అందించే పథకానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. మంగళవారం రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశా లలో నిర్వహించిన జగనన్న గోరు ముద్ద రాగిజావ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో తానేటి వనిత, జిల్లా కలెక్టర్ కె మాధురి లత,ఎంపీ మార్గాన్ని భరత్ రామ్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తదితర ప్రజా ప్రతి నిధులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తానేటి వనిత మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య ంగా ఉంటే చదువులో కూడా రాణిస్తారని అన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు రాగిజావ అందించే కార్యక్రమం చేపట్టారన్నారు. కలెక్టర్ కె.మాధవిలత మాట్లాడుతూ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచడంతో పాటు వారిలో శరీర సామర్థ్యం మెరుగు పరిచి, డ్రాపౌట్స్‌ను తగ్గించే కార్యక్రమాల్లో భాగంగా వారికి స్కూల్లోనే రుచికరమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. రుడా చైర్ పర్సన్ శ్రీమతి మేడపాటి షర్మిల రెడ్డి, జడ్పిటిసి వాసంశెట్టి పెద్ద వెంకన్న, ఎంపీపీ మందారపు వీర్రాజు సీతారత్నం, మండల కన్వీనర్ దూలం పెద్ద, గంగిశెట్టి సోమేశ్వరావు, వేమగిరి కొండపల్లి దుర్గారావు, కందుల శ్రీనాథ్, కర్రీ వీరబాబు, సర్పంచ్ మరు కుర్తి వెంకటేశ్వరరావు, పేపకాయల రాంబాబు పలివేల వెంకటరావు, పేపకాయల ఈశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొత్తపేట: రాష్ట్రంలో విద్యావ్యవస్థలో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని, విద్యా ర్థులకు పౌష్టికాహారం అందించాలని వారంలో మూడు రోజులు జగనన్న గోరుముద్ద మెనూలో రాగిజావ అందించడం జరుగుతుంది అని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట బాలికొన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో రాగిజావ కార్యక్రమాన్ని చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన బడి నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు సమూలంగా మార్చివే శారని, గడిచిన 3 సంవత్సరాలలో అమ్మఒడి పథకం ద్వారా పిల్లల చదువులకు వారి తల్లులకు ఆర్థిక సహాయంగా కొత్తపేట నియోజకవర్గంలో 80781 మంది లబ్దిదారులకు 121 కోట్ల 17 లక్షల 15 వేల రూపాయలు అందించారని, జగనన్న విద్యా కానుక పథకం ద్వారా నియోజకవర్గంలో 67,282 విద్యార్థులకు బ్యాగులు, బెల్టులు, సాక్సులు, యూనిఫార్మ్‌లు, బూట్లు తదితరాలు అందించారని, నియోజకవర్గంలో 2868 మంది విద్యార్థులకు టాబ్లు అందించారు.

జోరుగా ర్యాంపు నిర్మాణాలు-ఊరంతా అదే తీరు

-వర్షం వస్తే అంతేసంగతి
-చోద్యం చూస్తున్న నగరపాలన యంత్రాంగం

విశాలాంధ్ర - కాకినాడ : ఓ పక్క కాకినాడ స్మార్ట్‌సిటీని అభివృద్ధికి అడ్డాగా తీర్చుదిద్దాల్సిన అధికారులు, ఆ దిశగా అడుగులు వేయక పోవడంతో నగరాభివృద్ధి అక్రమార్కుల పాలిట అడ్డాగా మారుతోంది. దీనికి ప్రత్యక్ష సాక్ష్యంగా నగరంలో పలు ప్రధాన కూడళ్లలో ఏర్పాటవుతున్న వాణిజ్య సముదాయాలు ఒకవైపు ఉండగా మరోవైపు గృహ నిర్మాణ దారులకు తమకు అనుకూలంగా రోడ్లపైకి పెద్దఎత్తున ర్యాంపులు నిర్మించుకుంటున్నారు. ఇలా నిర్మాణాలు చేపడుతున్న సమయంలో ఆయా ప్రాంతాలకు చెందిన వర్క్ ఇన్‌స్పెక్టర్లుగానీ, కొత్తగా ఏర్పాటు చేసిన సచివాలయ సిబ్బంది గానీ, ప్లానింగ్ సెక్రటరీలు గాని, వార్డు వాలంటీర్లకు గాని ఈ విషయాలపై అధికారుల దృష్టికి తీసుకురాకపోవడం కొసమెరుపు. పైగా భవన నిర్మాణాలు నిబంధనల ప్రకారం కడుతున్నారా లేదా అను మతులున్నాయా లేదా అనేది పట్టణ ప్రణాళిక విభాగానికి పట్టడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఈ తరహా నిర్మాణాలు నగరంలో అధికంగా ఉంటున్నాయి. సాక్షాత్తు మెయిన్‌రోడ్డు, గ్లాస్ హౌస్ ప్రాంతానికి ఆనుకుని ఉన్న సైడు రోడ్డుతో పాటు దిగుమర్తివారివీధిలో ఇటీవల నూతనంగా నిర్మించిన ఓ మిఠాయి దుకాణ యజమాని ఇక్కడ ఉన్న వీధి కాలవను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినా అధికారులెవరూ ఆ దిశగా దృష్టి సారించలేదని స్థానికులు వాపోతు న్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాలవను సైతం మూసి వేసి ర్యాంపు నిర్మాణాలు చేపట్టారు. దుకాణానికి వచ్చేవారికోసం రోడ పైకి వచ్చేలా ర్యాంపులు నిర్మిం చడం ఎంతవరకు సబబో నగర పాలక అధికారులకే తెలియాలని పలువురు వాపోతున్నారు. ముంపు సమస్య నెలకొన్న కాకినాడ నగరంలో ఇటువంటి ర్యాంపు నిర్మాణాల కారణంగా వర్షం వచ్చి నపుడు మురుగునీరు పారకుండా రోడ్లపైనే గంటల తరబడి నిలిచిపోతు న్నది. అనధికార ర్యాంపు నిర్మాణాల కారణంగా పారిశుధ్య కార్మికులు కాలవల్లో పూడికతీతను తీయలేని పరిస్థితి ఏర్పడుతుంది. నిత్యం ట్రాఫిక్ రద్దీ ఉండే ప్రాంతాల్లో ర్యాంపులు నిర్మించిన కారణంగా ట్రాఫిక్ సమస్య నెలకొంటున్నది. అదే కోవలో సత్యప్రసన్ననగర్‌లో ఇదే తరహా నెలకొంది. మురుగు పారే కాలవనుంచి అయిదారు అడుగుల మేర ర్యాంపులు నిర్మించుకుని రోడ్లను సైతం ఆక్రమిస్తున్నారు. దానిని అధికారుల దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలు సక్రమంగా చేపట్టేలా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమంగా నిర్మించే నిర్మాణదారులు ప్రజాప్రతినిధులు పేరు చెప్పుకుని ఆక్రమణలకు ఒడిగడుతున్నారని చెబుతున్నారు. ప్రజాసమస్యలకోసం పాటుపడే ప్రజానాయకులు ఏ ఒక్కరికో మద్దతు ప్రకటించారని తెలిసిందే. ఇప్పటికైనా అధికారులు ఈ విషయమై తగు చర్యలు తీసుకుని నగరాభివృద్ధికి పాటు పడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం

విశాలాంధ్ర - రాజోలు: నియోజకవర్గంలో పేద ప్రజల పక్షాన పోరాడిన అమరవీరులు కామ్రేడ్స్ కందికట్ల నాగభూషణం, అల్లూరి బుచ్చి రామరాజు, సానబోయిన జగన్నాథం, రాపాక సూర్యనారాయణ, గుబ్బల వెంకటరెడ్డి, దొంగ నరసింహమూర్తి గుర్రం వెంకటరెడ్డి తదితరులు వదలి వెళ్లిన ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ నాయకులు అన్నారు. మలికిపురం భూపతి వారి పేటలో జరిగిన సంస్మరణ సభలో పలువురు వక్తలు మాట్లాడారు. వారందరూ పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎన లేని కృషి చేశారని, వారి త్యాగాలను మరవలేమని అన్నారు. తొలుత వారికి అమరవీరుల స్థూపం పై సీపీఐ జెండాను ఆవిష్కరించి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సంస్మరణ సభలో సీపీఐ రాజోలు నియోజకవర్గం కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్యాగాలు చేసి సాధించిపెట్టిన హక్కులను ప్రస్తుత ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు గద్దం ప్రభాకర్ రావు, జంపన ప్రసాద రావు, మాజీ వైస్ ఎంపీపీ గెద్దం తులసి భాస్కర్, కొండా సత్తిబాబు, సామాజిక వేత్త గెద్దం పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జాతీయ స్థాయి నాటిక పోటీలు

విశాలాంధ్ర - రావులపాలెం: ఉగాది పండుగ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో సిఆర్‌సి కాటన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుంచి 23వ ఉగాది నాటకోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. మంగళవారం రావులపాలెం అక్షర థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఆర్‌సి అధ్యక్షుడు తాడి నాగ మోహనరెడ్డి, ఉపాధ్యక్షుడు చిన్నం తేజారెడ్డి వివరాలు వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి జాతీయ తెలుగు నాటికల పోటీ 2023 పేరుతో భారీ నగదు బహుమతులతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రావులపాలెం సిఆర్‌సి ప్రాంగణంలోని కళావేదిక ఆడిటోరియంలో మార్చి 22,23,24 తేదీల్లో జరిగే ఈ పోటీల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వివిధ కళా పరిషత్తుల కళాకారులు ఏడు నాటికలు ప్రదర్శిస్తారన్నారు. గతంలో ఎక్కడా ప్రదర్శించని కొత్త నాటికలు ఈ పోటీల్లో ప్రేక్షకులకు పరిచయం కాన్నున్నాయని, దీని కోసం ప్రత్యేక నిపుణుల బృందం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వివిధ పరిషత్ సభ్యులు రచించిన నాటికలను ఏడు నాటికలను ప్రదర్శనకు ఎంపిక చేసారన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన నాటికలకు దేశంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా ప్రథమ ఉత్తమ ప్రదర్శనకు రూ.3 లక్షలు, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు రూ.2 లక్షలు, తృతీయ ఉత్తమ ప్రదర్శనకు రూ.1లక్ష నగదు బహుమతులు అందజేయనున్నామని చెప్పారు. సిఆర్‌సి కాటన్ కళా పరిషత్ గౌరవ అధ్యక్షుడు, సినీ నటుడు తనికెళ్ల భరణి, సిఆర్‌సి రూపశిల్పి డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డిల సూచనలతో పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఈ సమావేశంలో సిఆర్‌సి కళా పరిషత్ డైరెక్టర్ సూర్య, డైరెక్టర్లు మల్లిడి ఆంజనేయరెడ్డి, వెలగల సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం చోరీయత్నం కేసులో ఇద్దరి అరెస్ట్

విశాలాంధ్ర-సామర్లకోట: సామర్లకోట మండలంలో జి మేడపాడు గ్రామంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఏటీఎంలో నగదు చోరీ చేసేందుకు ప్రయత్నించిన ఇద్దరు యువ కులను సామర్లకోటలో అరెస్టు చేసి కోర్టుకు అప్పగించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో సీఐ కే.దుర్గాప్రసాద్ చోరీ విఫల యత్నం వివరాలను తెలిపారు. మేడపాడు గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఏటీఎంలో ఈనెల 15వ తేదీ అర్థరాత్రి 12 గంటల సమయంలో నగదు చోరికి ఇద్దరు యువకులు ప్రయత్నించినట్టు బ్యాంక్ మేనేజర్ కనిగిరి కృష్ణ మౌళి ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. కాగా పెద్దాపురం డీఎస్పీ ఎస్ మురళీమోహన్ పర్యవేక్షణలో స్థానిక సీఐ కే.దుర్గాప్రసాద్ వారి సిబ్బందితో చోరీ ప్రయత్నించిన సామర్లకోట మండలం జి కొత్తూరు గ్రామానికి చెందిన వాలంటీర్‌గా పనిచేస్తున్న రాయి నాగేంద్రబాబు (29), బెంతకూరు సురేంద్ర (27)లను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కాకినాడ కోర్టుకు అప్పగించినట్లు చెప్పారు. వ్యసనాలకు బానిసలైన వీరు, అక్రమ సంపాదనకు గానూ ఇలా ఏటీఎంలో నగదు చోరికి ప్రయత్నించి విఫలమైనట్టు చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

సంపత్ రావు కుటుంబ సభ్యులకు రూ.5లక్షల సాయం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : టీవల గుండె పోటుతో మృతి చెందిన 13వ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు కోటుం సంపత్‌రావు కుటుంబ సభ్యలకు రూ.5,00,000 చెక్కును ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ఆయన నివాసంలో అందజేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు పి చిట్టిరాజు, కోలా బాబ్జి, వైస్ చైర్మన్లు వేటుకురి బోసురాజు, రెడ్డి హేమ సుందరి శివన్నారాయణ మరియు వార్డ్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి నిర్మలగిరి మేరీమాత మహోత్సవాలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం గౌరీపట్నం నిర్మలగిరి మేరీ మాత మహెూత్సవాలు 22వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహి స్తున్నట్లు నిర్మలగిరి పుణ్యక్షేత్రం డైరెక్టర్ జాన్ పీటర్ తెలిపారు. నిర్మలగిరి మహోత్స వాల పోస్టర్లను ఏలూ రు పీఠం బిషప్ పొలిమేర జయరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 22 నుండి 25వ తేదీ వరకు నిర్మలగిరి మేరీమాత మహెూత్సవాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం దివ్యబల్లి పూజలు ప్రార్థనలు మేరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు ఉత్సవాలకు పూర్తి ఏర్పాటు చేసినట్లు క్షేత్రం డైరెక్టర్ జాన్పేట తెలిపారు . ంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి పీఠాధిపతులు గురువులు ఉత్సవాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. 25వ తేదీ సాయంత్రం ఏలూరు పీఠాధిపతి నిర్మల క్షేత్రం వస్తారని ఆయనకు ఘనంగా స్వాతం పలుకుతామని క్షేత్రం డైరెక్టర్ తెలిపారు 25వ తేదీ సాయంత్రం దివ్య పూజలు పీఠాధిపతులకు గురువులకు సత్కారాలు ఉంటాయని తెలిపారు 22వ తేదీ నుండి 25వ తేదీ వరకు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నట్లు తెలిపారు పాస్టర్ విడుదల కార్యక్రమంలో ఫాదర్ బాల జేసు రాజన్ పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఎస్ జాన్ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలో సివి రామన్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-అమలాపురం: జిల్లా స్థాయి ఈనాడు క్విజ్ పోటీలో అమలాపురం సర్ సివి రామన్ స్కూల్ విద్యార్థి మద్దింశెట్టి యశ్వంత్ మూడో స్థానాన్ని సాధించాడు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని స్కూల్ డైరెక్టర్ ఆర్. వేణుగోపాలరావు, ప్రిన్సి పాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ పెద్దిరాజు సత్యకుమార్ అభినందించారు. సర్ సివి రామన్ స్కూల్ విద్యార్థులు ఇటీవల అనేక పోటీలు క్విజ్‌లలో అసమాన ప్రతిభ కనబరుస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, సివి రామన్ విద్యార్థులు పట్టణంలో గర్వ కారణంగా నిలిచారని స్కూల్ డైరెక్టర్ వేణుగోపాలరావు అన్నారు.

ఎఫ్ఎండి వ్యాక్సినేషన్ విధిగా పశువులకు వేయించాలి

విశాలాంధ్ర-రౌతులపూడి: పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా, గాలికుంటు వ్యాధి నివారణకు శంకవరం పశువైద్యాధికారి ఏడి డాక్టర్ మనోజ్‌కుమార్ ఆదేశాల మేరకు ములగ పూడి పశువైద్యాధికారి డాక్టర్ విభ గుమ్మరేగుల సచివాలయ పరిధిలో పశువులకు ఎఫ్ఎండి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. పశువుల రక్షణలో భాగంగా ముంద స్తుగా ఈ వాక్సినేషన్ వేస్తున్నామని డాక్టర్ విభ తెలిపారు. ప్రతి రైతు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తప్పనిసరిగా వారి పశువులకు వ్యాక్సినేషన్ వేయిం చాలని రైతులకు తెలియజేశారు. గ్రామ సర్పంచ్ రాపర్తి రామకృష్ణ, గుమ్మరేగుల సచివాలయ ఏహెచ్ కట్టు విజయకుమార్, గంగవరం ఏహెచ్ అడిగర్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన

విశాలాంధ్ర-రాజోలు: రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్(ఐఏఎల్) ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ముప్పాళ్ళ సుబ్బారావుని, విజయవాడ న్యాయ వాది అట్నూరి భగవాన్ లను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం రాజోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. అనంతరం కోర్టు బయట ప్రభుత్వ, పోలీస్ నిర్బంధాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి రాజోలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్ సత్యనారాయణ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐఏఎల్ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, న్యాయవాదులు ఆకుల భాస్కరరావు, తాడి సంజీవరావు, డిఎస్ శ్రీనివాస్, కె శేషగిరిరావు, వై ఏడుకొండలు, సిహెచ్ వెంకటేశ్వరరావు, వై రమేష్, బొంతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ అటవీ దినోత్సవం

విశాలాంధ్ర-గండేపల్లి: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య డిగ్రీ కళాశాల. ఆదిత్య డిగ్రీ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి నట్లు డైరెక్టర్ డా ఎస్ సుగుణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ భారత్‌కు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. విద్యార్థి దశ నుంచి సమాజసేవలో భాగస్వాములు కావడం అభినందనీయం అని ప్రిన్సిపాల్ డా॥ సంజయ్ కుమార్ తెలిపారు. నేటి వాతావరణ మార్పులకు, భూతాపానికి అడవులను నారికివేయడమే ప్రధాన కారణం అని ప్రతీ ఒక్కరూ ప్రకృతి పరిరక్షణకు మొక్కలు నాటాలని కోరారు. ప్రోగ్రాం ఆఫీసర్ గోవర్ధన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లను డా సుగుణరెడ్డి, ప్రిన్సిపాల్ డా సంజయ్‌కుమార్, ఏ విజయభార్గవి తదితరులు అభినందించారు.

ఈనిక దశలో వరి పంట

విశాలాంధ్ర-చాగల్లు: మండలంలో 8100 ఎకరాల్లో వరి పంట ఈనిక దశలో ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి కొయ్యలమూడి వేణుగోపాలకృష్ణ మంగళవారం తెలిపారు. మండలంలో ఎక్కువమంది ఎంటీయు 11 21 రకం 95% సాగు చేస్తున్నారని చెప్పారు. ముప్పు పడకుండా ఫోర్ జి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు వేసుకోవాలని సూచించారు. బాగా కుమల నివ్వకూడదని సూచించారు. ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఆశా వర్కర్స్ నిరసన, వినతి పత్రం అందజేత

విశాలాంధ్ర-చాగల్లు: ఆశా వర్కర్ల నియామకంలో రాజకీయ జోక్యం తొలగించాలని ప్రభుత్వమే నియామకాలు జరపాలని పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వం ప్రభుత్వ సెలవులు రిటైర్‌మెంట్ మొదలగు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సీఐటీయు మండల కార్యదర్శి కేకే దుర్గారావు అన్నారు. మంగళవారం చాగల్లు మెయిన్ బజార్ నుండి ఊరేగింపుతో ఎమ్మార్వో ఆఫీస్ వరకు ధర్నా చేసి తహసీల్దార్ కార్యాలయం వద్ద అధికారులకు వినతిపత్రం అందజేశారు. మండల ఆశా ప్రెసిడెంట్ జి వెంకటలక్ష్మి. పి వెంకటలక్ష్మి. మంగతాయారు లక్ష్మి సీఐటీయు మండల ప్రెసిడెంట్ ఎస్ కే ఆదామ్ రైతు నాయకులు గారపాటి వెంకట సుబ్బారావు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-అనపర్తి: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.7 లక్షల 49 వేల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి అందచేశారు. మంగళ వారం స్థానిక వైసీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేసిన అనంతరం మాట్లాడుతూ లబ్ధిదారుల కుటుంబానికి కొంతవరకు ఈ సహాయనిధితో ఆర్థిక భరోసా కలుగుతుందని అన్నారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, బీసీ బట్రాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి (ఎస్ ఎస్), సర్పంచ్ వారా కుమారి తదితరులు పాల్గొన్నారు.

మెహజ్‌కు రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి భాష్యం స్కూల్ నందు ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ మెహజ్ మన సంస్కృతి సంస్థవారు నిర్వహించిన ఇంగ్లీష్ నందు రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించిందని ప్రిన్సిపాల్ పి పేరయ్య నాయుడు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఇంగ్లీష్ మరియు గణిత ఒలింపియాడ్లలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను భాష్యం స్కూల్ చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇంచార్జ్ జి ఎన్ సత్యనారాయణ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

పురపాలక సంఘం - అమలాపురం

ఆర్.ఓ.సి.నెం.758/2020-ఇ1. తేది. 21.03.2023

ఇ-ప్రొక్యూర్‌మెంటు షార్టు టెండరు నోటీసు

అమలాపురం పురపాలక సంఘ పరిధిలో సాధారణ నిధులతో మూడు (03) పనులకు రూ.31.67 లక్షలతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా షార్టు టెండరు పిలువబడినది.
టెండరు షెడ్యూల్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది. 21-03-2023. మ.1.00ల నుండి
ముగింపు తేది. 24.03,2023 సా.4.00ల వరకు
మిగిలిన వివరములు www.tender.apeprocurement.gov.in వెబ్‌సైట్ నందు చూడగలరు.

కమీషనరు
అమలాపురం పురపాలక సంఘం

విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత

విశాలాంధ్ర -కైకలూరు : జగన్ ప్రభుత్వం విద్యకు అన్నివిధాలా పెద్ద పీట వేస్తూ విద్యార్థినీ విద్యార్థులకు మరిన్ని పోషక విలువలతో జగనన్న గోరుముద్దను అందించే ఆలోచన చేసిందని, రాగిజావను మెనూలో చేర్చి అందిస్తున్నారని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.జగనన్న గోరుముద్దలో క్రొత్తగా రాగి జావను చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కైకలూరు మండలం భుజబలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు రాగిజావ పంపిణీని ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.ఎల్ లక్ష్మి రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జెడ్పీటీసీ కురెళ్ల బేబీ, వైస్ ఎంపిపి మహమ్మద్ జహీర్, ఎంపీటీసీ సభ్యులు పెనుమత్స సూర్యనారాయణ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గణపవరంలో: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు(వాసు బాబు) అన్నారు. మంగళవారం గణపవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జరిగిన జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పౌష్టికాహారంగా "రాగి జావ" ను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూరా అలంకారం, రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేట్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు దేవరపు సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : ముఖ్యమంత్రి జగన్ విద్యార్థుల ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని వైసిపి గవరవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు శీమకుర్తి సత్యనారాయణ అన్నారు. గవరవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థినీ విద్యార్థులకు రాగిజావను సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకు ముఖ్యమంత్రి జగన్ ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటూ చదువులలో అన్ని విధాల వారికి తోడ్పాటును అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బిరుదు గడ్డల రత్నకుమారి, వైసీపీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్‌లో : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గొల్లపల్లి అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ పెద్దలు ఎస్ టి పి వి వెంకటేశ్వర్లు విద్యార్థినీ విద్యార్థులకు రాగి జావఅందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.రాధిక రాణి, గ్రామ సర్పంచ్ భోగినాల వెంకటేశ్వరమ్మ, ఎంపిటిసి టి.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో: రాగి జావతో రోగ నిరుపధక శక్తి పెరుగుతుందని చింతలపూడి శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలిజా అన్నారు.స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న గోరుముద్దలో భాగంగా అదనంగా విద్యార్థులకు రాగిజావ అందించే కార్యక్రమం చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎలిజా మాట్లాడుతూ రాగి జావ త్రాగడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరగడమే కాకుండా శరీరానికి రక్త హీనత లేకుండా బలం చేకూరి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి, స్థానిక కౌన్సిలర్ కఠారి వాసు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం ఎస్సీ కాలనీలో : విద్యార్థులకు విలువలతో కూడిన పోషక ఆహారాలు పెట్టి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి జగన్ తీసుకునే శ్రద్ధ హర్షించదగ్గ విషయమని పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి పేర్కొన్నారు. కొయ్యలగూడెంలో ఎస్‌సి కాలనీలో ఉన్న ఫౌండేషన్ ప్లస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పూలపల్లి రవికుమార్, ముప్పిడి చిన్నబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కృషివర్రావు, పి సుశీల, కనకమహాలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కుక్కునూరులో : కుక్కునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం సర్పంచ్ రావు మీనా చేతుల మీదుగా రాగి జావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చి పిల్లలకు ఆరు రోజులు కూడా మంచి పౌష్టికాహారం అందిస్తూ గోరుముద్దతో పాటుగా జగనన్న రాగి జావ ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వాడపల్లి నాగశ్రీనివాసరావు, వైసీపీ నాయకులు రావు వినోద్ మల్లెల చంటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అత్తిలిలో: రాగిజావ విద్యార్థులకు పౌష్టికాహారం అని ఎంఎల్‌సి వంక రవీంద్ర అన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మంగళవారం అత్తిలి బాలికల హైస్కూలులో రాగిజావను పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుతో కలిసి రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వంక రవీంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తుపై బాధ్యతగా తీసుకొని అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని కొనియాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు లేవని, ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు మద్దతు ఇవ్వాలని రవీంద్ర కోరారు.

దళిత ఎమ్మెల్యేలపై వైసీపీ గుండాల దాడి హేయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : దళిత ఎమ్మెల్యేల పై వైసీపీ గుండాల దాడి హేయమైన చర్య అని టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ప్రతి ఒక్కరూ కులమత బేధాలు లేకుండా సమాన హక్కులు కలిగి ఉండాలని రాజ్యాంగాన్ని రచించినప్పటికీ దళితుల మనోభావాలు దెబ్బ తినే విధంగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచకాలు దళితులపై రోజురోజుకు ఎక్కువవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ఎమ్మెల్యే డొల బాల వీరాంజనేయ స్వామి పై అసెంబ్లీ సాక్షిగా జగన్మోహన్ రెడ్డి దాడి చేయించడం దుర్మార్గమన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయం సాధించడంతో వైసీపీ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతున్నారని, రాబోయే రోజుల్లో వైసీపీ నాయకులకు రాష్ట్ర ప్రజలు ఓటు రూపంలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో, దళితులకు, మహిళలకు రక్షణ కరువైం దని, డోల బాల వీరాంజనేయ స్వామి పై జరిగిన దాడిని నరేష్ తీవ్రంగా ఖండించారు.

యోగా, వ్యాయామం, క్రీడలతో మానసికోల్లాసం

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: యోగా, వ్యాయామం, క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని, ప్రతి ఒక్కరు వీటిలో పాల్గొనడం ద్వారా ఆరోగ్యం పరిరక్షించుకో వచ్చని అప్ ల్యాండ్ క్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు గొరింట విజయ రామరాజు అన్నారు. స్థానిక అల్లూరి సీతారామరాజు మున్సిపల్ పార్క్ లో వ్యాయామ, యోగా అభిలాషులకు ఉగాది సందర్భంగా షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం మంగళవారం అల్లూరి సీతారామరాజు మున్సిపల్ పార్క్ లో విశ్రాంత బీ.ఎస్.ఎన్.ఎల్ అధికారి బోడా సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గొరింట విజయ రామరాజు మాట్లాడుతూ పార్క్ అభివృద్ధికి క్షత్రియ సేవా సమితి చేసిన కృషి వివరించారు. కార్యక్రమంలో క్షత్రియ సేవా సమితి గౌరవాధ్యక్షుడు పెన్మెత్స రంగరాజు, కార్యదర్శి సంబూరి రామచంద్రరాజు, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ముదునూరి నరసింహరాజు, విశ్రాంత ఏఎస్ఐ షేక్ చిన్న దాదా సాహెబ్, విశ్రాంత డిఎఫ్ఓ కాసగాని సత్యనారాయణ, భరద్వాజ, అట్లూరి వెంకట రామరాజు ప్రసంగించారు. ప్రతి రోజూ వ్యాయామం చేయడం శ్రేయస్కరమని అన్నారు. పార్క్ లోని జిమ్, షటిల్ కోర్టు, యోగా రూమ్ లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అల్లూరి సీతారామరాజు వాకర్స్ మున్సిపల్ పార్క్ ఫ్రెండ్లీ ఉగాది షటిల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. పురుషుల డబుల్స్ లో మొదటి బహుమతి అట్లూరి వెంకట రామరాజు జట్టు, ద్వితీయ బహుమతి పేరిశెట్టి వెంకట హరికృష్ణ జట్టు, తృతీయ బహుమతి షేక్ షారుక్ ఖాన్ జట్టు సాధించినట్టు విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ముదునూరి నరసింహరాజు తెలిపారు.మహిళల డబుల్స్ లో మొదటి బహుమతి సృజయ, కళ్యాణి జట్టు, ద్వితీయ బహుమతి మరడాని నాగమణి, పద్మ జట్టు, తృతీయ బహుమతి మానుకొండ రేష్మి(శాండీ), లక్ష్మి జట్టు విజయం సాధించినట్టు చెప్పారు. అనంతరం యోగ, వ్యాయామం, క్రీడల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ముదునూరి నరసింహరాజు, యోగా మాస్టర్ దిలీప్ కుమార్, మానుకొండ రేష్మి(శాండీ), జ్ఞానేశ్వర్ రావు, వాలీబాల్ కోచ్ వెంకట్, పార్క్ వాచ్ మెన్ రామకృష్ణ దంపతులను ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యేపై దాడి అప్రజాస్వామికం

విశాలాంధ్ర - కలిదిండి: దళిత ఎమ్మెల్యే పై దాడి అప్రజాస్వామికమని రాష్ట్ర ప్రభుత్వం తీరులో అసెంబ్లీ చరిత్రలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు అన్నారు. మంగళవారం కలిదిండి సెంటర్లో టిడిపి నాయకులు, అభిమానులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కొండెపి ఎమ్మెల్యే డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి పై వైకాపా ఎమ్మెల్యేలు దాడి చేయడం సమంజసం కాదన్నారు. అసెంబ్లీ సభలో రికార్డింగ్ దృశ్యాలను విడుదల చేసి దాడి చేసిన వైకాపా ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నున్న రమాదేవి, మాజీ ఏఎంసీ చైర్మన్లు వల్లభనేని శ్రీనివాస చౌదరి, తాడినాడ బాబు తదితరులు పాల్గొన్నారు.

మానవత సేవా కార్యక్రమాలు అభినందనీయం

విశాలాంధ్ర - గణపవరం: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాస రావు (వాసు బాబు) అన్నారు. మంగళవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గణపవరం మండలం శాఖ ఆధ్వర్యంలో గణపవరం శ్రీ కన్యకా పరమేశ్వరి వర్తక సంఘ భవనంలో వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు, చీరలు,దుప్పట్లు సుమారు 200 మందికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మానవతా మండల అధ్యక్షులు పంకాయల రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు బాబు మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజలకు మానవత సేవా సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణపవరం గ్రామ సర్పంచ్ మూరా అలంకారం, రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, గణపవరం జడ్పిటిసి సభ్యులు దేవరపు సోమలక్ష్మి , వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ దండు రాము, మానవత సంస్థ రాష్ట్ర అభివృద్ధి కమిటీ కన్వీనర్ సాగి రాజు జానకిరామరాజు, జిల్లా అధ్యక్షులు రామిశెట్టి గంగాధర్ రావు, రీజినల్ చైర్మన్ కాకర్ల వినాయక్, మండల సెక్రెటరీ బుద్ధవరపు పుల్లయ్య, కోశాధికారి పెరుమాళ్ళ ఆంజనేయులు, బొడ్డు శ్రీనివాసరావు, గంటా అన్నవరం, మానవత సభ్యులు, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ అభయాంజనేయ స్వామికి గంధం పూజ

విశాలాంధ్ర-పెదపాడు: మండలంలోని అప్పనవీడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం స్వామివారి జన్మ నక్షత్రం పూర్వాభద్ర నక్షత్రం సందర్భంగా స్వామివారికి గంధంతో అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో కూచిపూడి శ్రీనివాస్, చైర్మన్ నెర్సుభూషణం, ట్రస్ట్ బోర్డు సభ్యులు, సిబ్బంది, అర్చకులు భక్తులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చినభక్తులందరికీ బాలాజీ హోం అండ్ డెవలపర్స్ శ్రీపంద్రంగి వెంకట సుబ్బారావు, లక్ష్మీ సుకన్య దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.

నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - ఏలూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుమారుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు ఏలూరు టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఏలూరు నియోజకవర్గ నాయకులు, టిడిపి కార్పొరేటర్లు వందనాల దుర్గ భవాని శ్రీనివాస్, తంగిరాల అరుణ సురేష్, సోము పృథ్వీ శారద, మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, సైదు గోవర్ధన్, టిడిపి అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గుప్పెడు బియ్యం చాలు పేదవాడి కడుపు నింపడానికి

విశాలాంధ్ర - గణపవరం : పేద, నిరుపేదలకు ఆకలి తీర్చడానికి గుప్పెడు బియ్యం చాలని గణపవరం చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం కెమిస్ట్రీ శాఖ సంయుక్తంగా బెస్ట్ ప్రాక్టీస్ లో భాగంగా గుప్పెడు బియ్యం కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో ప్రతి నెల మూడవ మంగళవారం కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు ఒక గుప్పెడు బియ్యాన్ని తీసుకువచ్చి ఆ బియ్యాన్ని ఒక చోట చేర్చి ప్యాక్ చేసి గణపవరం సంత మార్కెట్లో నివసించే నిరుపేదలకు ఒక్కొక్కరికి కేజీ చొప్పున ఇవ్వాలని ఆమె అన్నారు. మంగళవారం సంత మార్కెట్లో పేదలకు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు, డాక్టర్ టి. అక్కిరాజు, డాక్టర్ కె. స్వరూప రాణి, సిహెచ్ చైతన్య, బి. శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బి. రమేష్, డివివి చిన సత్యనారాయణ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దళితులపై మతోన్మాద బీజేపీ దాడులు అరికట్టాలి

విశాలాంధ్ర - ముమ్మిడివరం : దళితులపై మతోన్మాద బిజెపి దాడులను అరికట్టాలని రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గడియార స్తంభం సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పచ్చిమాల వసంత కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపైన, రాజ్యాంగం పైన దాడి మొదలైందని అన్నారు. మతోన్మాద బిజెపి విధానాలను ప్రజాస్వామ్య వాదులందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. దేశంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుల శెట్టి బత్తుల తులసీరామ్, అయితా బత్తుల ఈశ్వర్, వాకపల్లి హరీష్ కుమార్ మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాము బాలయ్య, సిఐటియు నాయకులు నిమ్మకాయల వెంకటేష్, కెవిపిఎస్ ముమ్మిడివరం ఏరియా నాయకులు ఉంద్రాజవరపు ప్రసాద్, అల్లవరం మండలం కెవిపిఎస్ నాయకులు మూర్తి, కే శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ఆందోళన

విశాలాంధ్ర-దేవరపల్లి: ఆశ వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని పదవి విరమణ సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఆశా వర్కర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర యూనియన్ పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక దేవరపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యూనియన్ నాయకురాలు పోతుల లక్ష్మీ ప్రసన్న అధ్యక్షత వహించారు. సిఐటియు మండల కార్యదర్శి ఎస్. భగత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశాలతో వెట్టి చాకిరి చేయిస్తున్నదని అన్నారు. ఆశాలపై పనిభారం వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రకరకాల సర్వేల పేరుతో జాబ్ చార్టులో లేని పనులను సైతం ఆశాలతో చేయిస్తున్నారని అన్నారు. కేంద్ర కార్మిక శాఖ ప్రకటించిన కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. గౌరవ వేతనం పేరుతో సంక్షేమ పథకాలు ఏవీ అమలు చేయట్లేదని అన్నారు. కే రత్నాజీ మాట్లాడుతూ పాలకులు మారిన ఆచరణలో ఆశల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. ఆశ వర్కర్లపై పెరుగుతున్న రాజకీయ వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డి. ఇందిర, మరపట్ల ఇందిర, కే భారతి, సిరా ఝాన్సీ, షేక్ హసీనా, కే బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యకు ఆరోగ్యం తోడైతే మెండుగా విజయాలు

విశాలాంధ్ర - సామర్లకోట : నాణ్యమైన విద్యతో విద్యకు న్యూట్రియెంట్ ఫుడ్ తోడైతే విద్యార్థులు విజయాలు సాధిస్తారని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్ఆర్సిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే జగనన్న గోరు ముద్దలో మరో న్యూట్రియెంట్ రాగి జావను జోడించి విద్యార్థులకు అందించే కార్యక్రమాలు సామర్లకోట, పట్టణం, మండల పరిధిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని వేట్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్దాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దవులూరి దొరబాబు లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ పరిధిలో యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్లో కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ, 31వ వార్డు లారీ స్టాండ్ వద్ద గల బిబిఆర్ పాఠశాలలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు దవులూరి సుబ్బారావు ప్రారంభించారు. అనంతరం అన్ని వార్డుల్లోని ప్రభుత్వ పాఠశాలలలో ఆయా వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో రాగిజావ ప్రారంభోత్సవ కార్యక్రమాలను జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ చైర్మన్ దొరబాబు, రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి, మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు దవులూరి సుబ్బారావులు మాట్లాడుతూ విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందడంతో పాటు ఆరోగ్యకరంగా జీవిస్తూ జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు వీలుగా జగనన్న గోరుముద్ద పథకం ద్వారా ప్రస్తుతం నూతనంగా ఆరోగ్యంతో పాటు రాగిజావ అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందుబాటులోనికి తీసుకువచ్చారన్నారు. అనంతరం దానిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఎంఈఓ వై శివరామకృష్ణయ్య, రాష్ట్ర వైసీపీ నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజేష్, గోకిన సునీత దేవి, ఆయా వార్డులకు చెందిన కౌన్సిలర్‌లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచిలు, ఎంపీటీసీలు, విద్యాశాఖ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా నూకాలమ్మ తీర్థం

విశాలాంధ్ర - రాజానగరం: కోరిన కోర్కెలు తీర్చి కొంగు బంగారంగా పేరుగాంచిన శ్రీశ్రీశ్రీ నుకాలమ్మ అమ్మ వారి తీర్థమహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజానగరంలోని శ్రీ నుకాలమ్మ ఆలయం వద్ద గత రెండు రోజులుగా నిర్వహించన వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా అమ్మవారి ప్రతిరూపంగా తాడిచెట్టును పూజించి ఎడ్ల బండి పై భక్తులు లాగుతూ గ్రామ విధుల్లో సంచరించారు. అలాగే అమ్మవారి వేషధారణలో శక్తి వేషాలు,బుట్టబొమ్మలు,గరగా నృత్యాలతో రాత్రి అంత మేలకుని జాగారం చేసి తమ భక్తిని చాటుకున్నారు.

విద్యకు పెద్దపీట

విశాలాంధ్ర - కలిదిండి: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ఎమ్మెల్యే దూలం. నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలం లోని కాళ్ళ పాలెం గ్రామ పంచా యతీ పరిధిలో చింతలమోరు గ్రామంలో రూ1.50 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన డైరెక్ట్ పంపింగ్ స్కీం ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం కాళ్ళ పాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యకు అన్ని విధాల పెద్ద పీట వేస్తూ విద్యార్థిని విద్యార్థులకు మరిన్ని పోషక విలువలతో కూడిన జగనన్న గోరుముద్ద అందించే ఆలోచన జగనన్న చేశారని తెలిపారు. మండల పరిషత్ పాఠశాలలో జగనన్న గోరుముద్దలో చేర్చిన రాగి జావ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ కనకదుర్గారాణి, నాగలక్ష్మి, ఎంపీటీసీ పేటేటి రామకృష్ణ ఉప సర్పంచ్ పీతల రాజు, పి. నాగ భోగేశ్వరరావు, పి. రామ్ పండు, విద్యాశాఖ అధికారి కే. నరేష్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డౌన్స్ సిండ్రోమ్‌తో మానసిక మేథో వైకల్యాలు

విశాలాంధ్ర-టి.నరసాపురం : డౌన్స్ సిండ్రోమ్ వల్ల చిన్నారుల్లో మానసిక మేథో వైకల్యాలు ఏర్పడతాయని టి నరసాపురం ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు జివి ప్రభావతి దేవి తెలిపారు. స్థానిక భవితా కేంద్రంలో ప్రపంచ డౌన్స్ సిండ్రోమ్ దినోత్సవం ఉపాధ్యా యులు జె. శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభావతి దేవి మాట్లాడుతూ క్రోమోజోము లోపం వల్ల చిన్నారుల్లో భౌతిక, మేథో అభివృద్ధి మందగించి జన్యుపరమైన లోపాలు ఉంటాయని తెలిపారు. డౌన్స్ సిండ్రోమ్ ఉన్న వ్యక్తులు సాధారణంగా 46కి బదులుగా 47 క్రోమోజోమ్‌లను కలిగి ఉంటారని తెలిపారు. 1866 లో పూర్తిగా సిండ్రోమ్ ను వర్ణించి వ్యాధిని కనుగొన్న బ్రిటీష్ వైద్యుడు జాన్ లాంగ్డన్ డౌన్స్ పేరు మీద ఈ వ్యాధిని డౌన్స్ సిండ్రోమ్ గా పిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఫిజియో థెరపీ డాక్టర్ శ్రీనాథ్, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మొబైల్ ట్యాంకర్‌తో మంచినీటి సరఫరా

విశాలాంధ్ర - లింగపాలెం : ములగలంపాడులో సాంకేతిక సమస్య తలెత్తటం వల్ల తాగునీటి సరఫరా నిలిచి పోవటంతో గ్రామా నికి చెందిన పి.కృష్ణ, జి.రవి మొబైల్ ట్యాంకర్లతో ప్రజలకు నీటి సరఫరా చేశారు. గ్రామస్తులకు నీటి సరఫరా చేసిన వీరిని సర్పంచ్ ఇనుగంటి రాజేష్ అభినందించారు. గ్రామ సమస్యల పరిష్కారంలో ప్రజలు భాగస్వాములవ్వటం మంచి పరిణామమని సర్పంచ్ అన్నారు.

కంటి వెలుగు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత కంటి వెలుగు కార్యక్రమాలను వినియోగించుకోవా లని పేరా మెడికల్ ఆఫ్తాలిక్ ఆఫీసర్ సురేంద్ర బాబు తెలిపారు. మర్రిగూడెం సచివాలయంలో డాక్టర్ వైఎస్ ఆర్ అవ్వా తాత మూడవ దశ కంటి వెలుగు కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వా తాతలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వైద్య పరీక్షలు చేసినవారిలో 60 మందికి కళ్ళజోళ్ళు,10 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన పై స్పందించిన ఆర్టీసీ డిఎం

విశాలాంధ్ర - చాగల్లు : ఆర్టీసీ బస్సులు నడపాలని రైతు సంఘం నాయకులు కొడవటి వెంకటరాయుడు, గారపాటి వెంకట సుబ్బారావు, కంకటాల బుద్ధుడు, కొఠారు బుజ్జి సోమవారం స్పందన కార్యక్రమంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ విషయంపై స్పందించిన నిడదవోలు ఆర్టీసీ డిపో మేనేజర్ రామ్ కుమార్ ఎస్ టి ఐ .టి వి ఎస్ రాజు సోమవారం రాత్రి చాగల్లు సుబ్రమణ్య స్వామి దేవాలయం ప్రాంగణంలో పర్యటించారు. ఆర్టీసీ బస్సులు నడపాలని ఫిర్యాదు పై వచ్చినట్లు డిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీ ప్రజలు చాగల్లు మెయిన్ బజారు రావడానికి, వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చాగల్లు గ్రామ ప్రజలు రాజమండ్రి హాస్పిటల్, వ్యాపార నిమిత్తం వెళ్లేవారు, స్కూలు పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చాగల్లు నుండి రాజమండ్రి బస్సులు నడపాలని, చాగల్లు మెయిన్ బజార్ నుండి ఉదయం, సాయంత్రం ఇందిరమ్మ కాలనీ, జగన్ అన్న కాలనీకి బస్సులు వెయ్యాలని కోరగా బస్సులు నడుపుటకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ సంస్థకు నష్టం లేకుండా ఉంటే బస్సులు నడుపుటకు అనుమతి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చిన వెంటనే ప్రజల సౌకర్యార్థం ఆర్టిసికి నష్టం లేనంతసేపు బస్సులు నడుపుతామని హామీ ఇచ్చినట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులతోపాటు గ్రామ పెద్దలు ఆత్కూరి రామారావు భాస్కరరావు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

భద్రతకు, భవిష్యత్తుకు భరోసా తెలుగుదేశమే

విశాలాంధ్ర - గోపాలపురం : జీవన పోరాటంలో అత్యంత ప్రమాదకర జీవితాలు మన ఆటో డ్రైవర్ కార్మిక సోదరులవని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గం అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మంగళవారం స్థానిక కేసిరెడ్డి ఫంక్షన్ హాల్లో తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా మండల తెదేపా నాయకుల సమావేశం మండల పరిధిలోని ఆటో యూనియన్ డ్రైవర్ల సంఘంతో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా మద్దిపాటి వెంకట్ రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చంద్రన్న బీమా ద్వారా ప్రతి ఒక్కరికి భీమా సౌకర్యం కల్పించబడిందని, ప్రస్తుత ప్రభుత్వం ఆ పథకానికి తూట్లు పొడిచిందని విమర్శించారు. ఒక్కొక్కరికి ఐదు లక్షల ప్రమాద బీమా, 50 వేల వరకు వైద్య ఖర్చులు కల్పించే పాలసీలను చేయించి రెండు సంవత్సరాలకు సంబంధించిన ప్రీమియం తన సొంత ఖర్చులతో చెల్లించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, ఆటో యూనియన్ నాయకులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మండపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా విజయ్

విశాలాంధ్ర - మండపేట : మండపేట ప్రెస్‌క్లబ్ (ఎంపీసీ) ఆవిర్భావ వేడుక మంగళవారం స్థానిక లయన్స్ కమ్యూనిటీహాలులో ఘనంగా జరిగింది. వేమగిరి నూకరాజు, రెడ్డి ఒమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన 30 మందికి పైగా సభ్యులు హాజరై నూతన కార్యవర్గాన్ని, క్లబ్‌లో సభ్యులను చేర్చుకునేందుకు సెలక్షన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపీసీ అధ్యక్షునిగా పి. విజయ్‌కుమార్ (సాక్షి), ఉపాధ్యక్షునిగా నల్లాజి వెంకట్రావు (విశాలాంధ్ర), కార్యదర్శిగా ఎంవీఎల్ దుర్గావరప్రసాద్ (ఏసీటీ రూరల్), కోశాధికారిగా పి. సుబ్బరాజు (ప్రజాశక్తి), సంయుక్త కార్యదర్శులుగా కోలపల్లి శివాజీ (జిల్లావాణి), కె. సత్యనారాయణ (ఐ న్యూస్), కార్యవర్గ సభ్యులుగా గుడ్ల రవీంద్రబాబు (వీబీసీ), షేక్ కరీముల్లా ఖాదీర్ (ఆంధ్రప్రభ రూరల్), వింజరపు శివకుమార్ (ఏపీ టీఎస్), బి. నాగమల్లేశ్వరరావు (10టీవీ), తాతపూడి సుధీర్ (ప్రైమ్9), గనిశెట్టి సూరిబాబు (నెంబర్1) ఎన్నికయ్యారు. క్లబ్‌లో సభ్యులను చేర్చుకునేందుకు సెలక్షన్ కమిటీ సభ్యులుగా వై.సూర్యప్రకాష్ (ఎం న్యూస్), ఎన్. రమేష్ (ఇమేజ్ న్యూస్), డి అయ్యప్పస్వామి (ఏసీటీ టౌన్)లు ఎన్నికయ్యారు.

పీఎంపీ అసోసియేషన్ అభినందనలు : మండపేట ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గానికి మండపేట పీఎంపీ అసోసియేషన్ అభినందనలు తెలిపింది. అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోన సత్యనారాయణ, బళ్ల వెంకటరమణ, మారిశెట్టి సత్యనారాయణ, వానపల్లి కనకరాజు తదితరులు కార్యక్రమానికి హాజరై నూతన కార్యవర్గ సభ్యులు, సెలక్షన్ కమిటీని సభ్యులను ఘనంగా సత్కరించారు.